## ఆయన కళ్లు సజీవం



పత్రాలు అందజేస్తున్న సదాశయ ఫౌండేషన్ బాధ్యులు

మంథని రూరల్, అక్టోబర్16: మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన ఐలి ముత్తయ్య మరణించినప్పటికీ నేత్రాలను దానం చేసి ఇతరులకు చూపును అందించారు. ముత్తయ్య ఇటీవల మృతి చెందగా ఆయన కళ్లను సదాశయ ఫౌండేషన్‌కు దానం చేశారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం సంస్మరణ సభ ఏర్పాటు చేశారు. ముత్తయ్య సతీమణి సైతం గతంలో తన కళ్లను దానం చేసిందని తెలిపారు. ముత్తయ్య దంపతులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అంతకుముందు మంథని మున్సిపల్‌చైర్ పర్సన్ పుట్ట శైలజ మృతుని చిత్రపటం వద్ద పుష్పాంజలి ఘటించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## మానవత్వం చాటుకున్న గ్రామస్తులు

ముత్తారం అక్టోబర్ 16 : మండలంలోని మైదంబండ గ్రామ పంచాయతీలోని సర్వారం గ్రామానికి చెందిన సజ్జనపు మమత భర్త శ్రీనివాస్ తో కలిసి కిరాణం నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు.గత నెల 28న బేగంపేటకు చెందిన బొంతల రాజ్ కుమార్ కిరాణం షాపుకు వచ్చి మమత మెడలోని పుస్తెతాడు లాక్కొని ఎత్తుకెళ్లే క్రమంలో గ్రామస్తులు వెంబడించడంతో చెరువులో పడి చనిపోయాడు. మమత పుస్తెలతాడు దొరకలేదు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామస్తులు విరాళంగా సేకరించి రూ. 48 వేలతో పుస్తెలు చేయించి సోమవారం ఆమెకు అందించారు.దీంతో మమత గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## పరామర్శ

ముత్తారం, అక్టోబర్ 16 : కేశన్‌పల్లిలో బీఆర్ఎస్ మహిళా విభబూగం మండల శాఖ అధ్యక్షురాలు పప్పు స్వరూప అనారోగ్యంతో బాధపడుతుండగా ఆమెను మంథని మున్సిపల్ చైర్మన్ పుట్ట శైలజ సోమవారం ఆమె ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితి అడగి తెలుసుకొని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఆమె వెంట మంథని మాజీ ఉప సర్పంచ్ పుప్పాల భాగ్యలక్ష్మి, రాణి పాల్గొన్నారు.

## మ్యానిఫెస్టో ప్రకటనపై సంబురాలు

ఎలిగేడు, అక్టోబర్ 16: ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకటించడంపై మండలంలోని బీఆర్ఎస్ నాయకులు సంబురాలు జరిపారు. పటాకులు కాల్చి స్వీట్లు పంచారు.సీఎం ప్రకటించిన మ్యానిఫెస్టో అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీల కబుర్లు నమ్మవద్దని ప్రజలను కోరారు. మూడోసారి దాసరి మనోహర్‌రెడ్డిని గెలిపిస్తామని నినదిస్తూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మండిగ రేణుక, ఎంపీపీ స్రవంతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ అధ్యక్షుడు తానిపర్తి మోహన్‌రావు, మాజీ సర్పంచ్ రాజనర్సయ్య, గ్రామ సర్పంచ్ బూర్ల సింధూజ, సర్పంచులు మాడ కొండాల్‌రెడ్డి, ఆర్‌కే రాజా, తంగెళ్ల స్వప్న, గోపు విజేందర్‌రెడ్డి, చిలుముల సౌమ్య, గొల్లె కావేరి, పెద్దోల్ల అయిలయ్య, నాయకులు బూర్ల వెంకటసత్యం, బద్దం తిరుపతిరెడ్డి, న్యాతరి పోచాలు, గ్రామాల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎంపీటీసీలు, మాజీ ఎంపీటీసీలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి పాల్గొని భారీగా బాణసంచా కాలుస్తూ సంబురాలు చేసుకున్నారు.

## ఆర్థిక సాయం అందజేత

రామగిరి, అక్టోబర్ 16: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన కన్నూరి రాజయ్య అనే వ్యక్తి రెండు అనారోగ్యంతో మృతి చెందగా, అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం అదే గ్రామానికి చెందిన రేండ్ల కుమారస్వామి తనవంతుగా రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఈమేరకు సోమవారం మృతుడి కుమారుడు ప్రేమ్‌కుమార్‌కు అందజేసి తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

## 46 డివిజన్ బీఆర్ఎస్ ఇన్‌చార్జిగా పాతపెల్లి

గోదావరిఖని, అక్టోబర్ 16: భారత రాష్ట్ర సమితి 46వ డివిజన్ ఇన్‌చార్జిగా పాతపెల్లి ఎల్లయ్య నియమితులయారు. ఈమేరకు రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నియమించారు. నియోజకవర్గంలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలనీ, పార్టీ అభివృద్ధికి పాటు పడాలని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేస్తానని పాతపెల్లి ఎల్లయ్య తెలిపారు.

# అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరిక

### పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్



పార్టీలో చేరుతున్న వెంకటరమణకు కండువా కప్పుతున్న జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్

మంథని, అక్టోబర్ 16: తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసే పార్టీలో చేరేందుకు క్యూ కడుతున్నారని జడ్పీ చైర్మన్, మంథని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ అన్నారు. మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు స్వగ్రామం కాటారం మండలం ధన్వాడ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు తోబర్ల వెంకట రమణ బీఆర్ఎస్‌లో చేరారు. మంథనిలోని రాజగృహలో సోమవారం పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఆయనకు మధూకర్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మధూకర్ మాట్లాడుతూ.. యావత్ దేశమే గర్వించేలా సీఎం కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నదని చెప్పారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేలా ప్రతీ కార్యకర్త సైనికుడిలా పని చేయాలన్నారు.

**హస్తం పార్టీకి మరో షాక్..**

హస్తం పార్టీకి మంథని నియోజకవర్గంలో మరో షాక్ తగిలింది. కాంగ్రెస్ పార్టీకి సీనియర్ నాయకులు పార్టీని వీడి కారెక్కుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సొంత గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడే ఆ పార్టీని వీడి గులాబీ గూటికి చేరడంతో నియోజకవర్గంలో రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ తోబర్ల వెంకట రమణ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పని చేయడంతో పాటు గ్రామ సర్పంచ్‌గా సైతం పని చేశారు. ధన్వాడ గ్రామం కావడంతో కాంగ్రెస్ పార్టీ మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు సైతం అత్యంత సన్నిహితుడుగా వెంకటరమణ కొనసాగుతున్నారు. అలాంటి వెంకట రమణ కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో మరింత బలహీన పడినట్లైంది.

# పుట్ట మధును మోసం చేయడం సరికాదు



మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

మంథని, అక్టోబర్ 16: రాజకీయ జీవితాన్ని చ్చిన జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్‌ను ఎంపీపీ కొండ శంకర్ మోసం చేయడం సరికాదని బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు కొండా రవీందర్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఆయన మాట్లాడారు. ఎంపీపీ కొండశంకర్, వైస్ ఎంపీపీ కొమ్మిడి స్వరూప్, పోతారం సర్పంచ్ జాగిరి స్వప్న, సదానందంతో పాటు పలువురు ఎంపీటీసీలు కాంగ్రెస్‌లో చేరడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. జడ్పీ చైర్మన్ పుట్ట మధూకర్ శంకర్‌కు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడిగా, ఎంపీపీగా పదవులు కల్పించారని గుర్తు చేశారు. రాజకీయంగా ఉన్నత పదవులు కల్పించిన పుట్ట మధూకర్‌నే ఎంపీపీ మోసం చేయడం సరికాదన్నారు. శంకర్ తన స్వగ్రామైన విలోచవరం పంచాయతీ నుంచి సర్పంచ్‌గా 2013లో పోటీలో నిల్చుంటే గ్రామస్తులంతా మద్దతివ్వబోం అని ప్రకటిస్తే విత్‌డ్రా అయింది నిజం కాదా అని ప్రశ్నించారు. అదే పంచాయతీ నుంచి ఎంపీటీసీగా పోటీ చేస్తే కేవలం 500ల ఓట్లు మాత్రమే వచ్చాయని గుర్తు చేశారు. సొంత గ్రామం నుంచే ప్రజల్లో ఆదరణ కోల్పోయిన కొండ శంకర్ రాజకీయ సన్యాసం తీసుకొని కుటుంబంతో సహ హైదరాబాద్‌కు వలస వెళ్లి జీవినోపాధి పొందలేదా అని ప్రశ్నించారు. అలాంటి కొండా శంకర్‌కు పుట్ట మధూకర్ పిలిచి అవకాశం కల్పించారన్నారు. శంకర్‌ను లక్కెపూర్ ఎంపీటీసీగా మధూకర్ గెలిపించి ఎంపీపీని చేశారన్నారు. పుట్ట మధూకర్‌కు గతంలో.. ప్రస్తుతం ప్రజల అండ ఉందన్నారు. ఇలాంటి వెన్నుపోటు నాయకుడు తమ పార్టీ నుంచి వెళ్లి పోవడంతో ఎలాంటి నష్టం లేదని స్పష్టం చేశారు. మధుకర్‌కు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే ప్రతి పక్షాలు కొనుగోలు ప్రక్రియ షురూ చేశాయని ఆరోపించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంథని లక్ష్మణ్, వెల్పుల గట్టయ్య, పొట్ల శ్రీకాంత్, బడికల సది, కాసిపేట సాంబయ్య, బర్ల సుధాకర్, కారెంగుల సురేశ్, మంత్రి వెంకటేశ్ ఉన్నారు.

## ‘సద్దుల బతుకమ్మ’ ఏర్పాట్లపై సమీక్ష

రామగిరి, అక్టోబర్ 16ః సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ వేడుకలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ఆర్జీ–3 జీఎం సుధాకర్ రావు అన్నారు. సోమవారం సంబంధిత అధికారులతో జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సద్దుల బతుకమ్మ, ఫ్యామిలీ డే వేడుకల నిర్వహణ, ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 22న స్థానిక రాణీ రుద్రమదేవి స్టేడియంలో జరిగే వేడుకల కోసం కావల్సిన సౌకర్యాలు, ఏర్పాట్లను ఘనంగా చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఎలీషా, ఫైనాన్స్ జీఎం శ్రీనివాసులు, ఎస్‌ఓటూ జీఎం రఘుపతి, అధికారులు రాధకృష్ణ, రాజేందర్, వెంకటరమణ, చంద్రశేఖర్, పద్మరాజు, రవీందర్, కళ్యాణ్ చక్రవర్తి, రాంరెడ్డి, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సొసైటీలకు చేప పిల్లల పంపిణీ

ముత్తారం అక్టోబర్ 16 : ప్రభుత్వం మంజూరు చేసిన చేప పిల్లలను జిల్లా మత్సశాఖ అధికారి భాస్కర్ ఆదేశాల మేరకు మండలంలోని పారుపల్లి, ముత్తారం, కేశన్ పల్లి, దర్యాపూర్, అడవిశ్రీరాంపూర్, ఓడేడ్, లక్కారం, మైదంబండ, ఖమ్మంపల్లి గ్రామాల ముదిరాజ్ సొసైటీలకు ఫీల్డ్ ఆఫీసర్ రాజ్ కుమార్ పంపిణీ చేశారు. ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేసినందుకు ముదిరాజ్‌లు హర్షం వ్యక్తంచేశారు

## గంజాయి విక్రేతల అరెస్ట్

పెద్దపల్లి టౌన్, అక్టోబర్ 16: పెద్దపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతంలో అక్రమ గంజాయి రవాణా చేసే పెద్దపల్లికి చెందిన గంజాయి విక్రేతలను సోమవారం పెద్దపల్లి పోలీసులు పట్టుకున్నారు. పెద్దపల్లి ఎస్ఐ మహేందర్ వివరాలు వెల్లడించారు. పెద్దపల్లి రైల్వేస్టేషన్ రైలు మార్గం ద్వారా గంజాయి రవాణా చేస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు నిఘా ఏర్పాటుతో అనుమానాస్పదంగా కనిపించిన నలుగురిని ఆదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. వారి వద్ద ఉన్న బ్యాగుల్లో రూ. 5వేల ఖరీదు చేసే రెండు కిలోల డ్రై గంజాయి దొరికింది. అసద్‌పూర్ వాసి ఎంఏ ఇంతియాజ్ అలీ, సుభాష్‌నగర్‌కు చెందిన ఎండీ గౌస్‌ఖాన్, బండి సాయిచరణ్, ఆకుల మిత్రచైతన్యగా గుర్తించారు. ఎక్కువ డబ్బులు సంపాదించాలని గుర్తు తెలియని వ్యక్తి నుంచి గంజాయిని విక్రయించి పెద్ద మొత్తంలో పెద్దపల్లి ప్రాంతంలో అమాయక ప్రజలు, విద్యార్థులకు, యువతకు అమ్మకానికి గంజాయిని తరించినట్లు నిందితులు అంగీకరించినట్లు తెలిపారు. ఎస్ఐ మహేందర్, కానిస్టేబుల్ శరత్‌లను ఏసీపీ ఎండ్ల మహేశ్ అభినందించారు.

# అధికారులు జవాబుదారీగా పనిచేయాలి

ముత్తారం అక్టోబర్ 16 : అధికారులు విధుల్లో జవాబుదారీగా పనిచేయాలని ఎంపీపీ జక్కుల ముత్తయ్య అన్నారు. ఎంపీపీ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. ఓడేడ్ గ్రామంలో అకాల వర్షాలతో పొలాల్లో ఇసుక మేటలు వేశాయని, వాటిని తొలగించడానికి అధికారులు చొరవచూపాలని ఎంపీటీసీ పోతుపెద్ది కిషన్ రెడ్డి కోరారు. మిషన్ భగీరథ పైపులైన్‌తో రోడ్లపై ఏర్పడిన గుంతలను పూడ్చాలని ఎన్నిసార్లు చెప్పిన అధికారులు, కాంట్రాక్టర్ పట్టించుకోవడం లేదని పలువురు సర్పంచ్‌లు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమావేశంలో విద్యుత్, ఈజీఎస్, ఆరోగ్యం, పంచాయితీ రాజ్, మిషన్ భగీరథ అంశాలపై చర్చించారు. ముత్తారం ఎస్ ఐ మధుసూధన్ రావు, జడ్పీటీసీ చెల్కల స్వర్ణలత అశోక్, ఎంపీడీవో కలికోట శ్రీనివాస్, వైస్ ఎంపీపీ సుధాడి రవీందర్ రావు, ఎంపీటీసీలు పోతుపెద్ది కిషన్ రెడ్డి, అల్లం తిరుపతి, ఓద్ది తిరుమల తిరుపతి, బియ్యని శ్యామల సదానందం, రాగమల్ల పోసాని మధుకర్, సర్పంచ్ నూనె కుమార్, నెత్తెట్ల మహేందర్, వేల్పూరి సంపత్ రావు, మేడగోని సతీశ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి

పెద్దపల్లి రూరల్, అక్టోబర్ 16: గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన పెద్దపల్లి మండలం రాఘవాపూర్ శివారులో జరిగింది. బసంత్‌నగర్ ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం...కాటారం మండలం దేవరాంపల్లికి చెందిన గుడిపాక రుత్విక్‌రెడ్డి(26) గోదావరిఖని ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో నివాసం ఉంటున్నాడు. బైక్‌పై వస్తుండగా రాఘవాపూర్ శివారులో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో గాయాలపాలై రుత్విక్‌రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. తండ్రి సమ్మిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.